ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.08.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్షం గా విదేశీ పర్యటనకు ఈరోజు బయలుదేరి వెళ్లారు.

2. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

3. నల్గొండ జిల్లాలో నైపుణ్యాల అభివృద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

4. దేశంలోనే.. తెలంగాణకు చెందిన అవయవ , కణ మార్పిడి సంస్థ (సొట్టో) ఉత్తమ కేంద్రంగా నిలిచిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించింది.

**CM TOUR:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కోసం 12 రోజుల విదేశీ పర్యటనకు ఈరోజు బయలుదేరి వెళ్లారు. ఈ ఉదయం శంషాబాద్ లోని రాజీవ్ గాంధి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అమెరికా వెళ్లారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. ఈ బృందం అమెరికాలోని న్యూజెర్సీ, వాషింగ్టన్ డిసి, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో తో పాటు దక్షిణ కొరియాలోని సియోల్ ను సందర్శిస్తారు. అధికార వర్గాలు అందించిన సమాచారం ప్రకారం అమెరికాలో నివసిస్తున్న రాష్ట్రానికి చెందిన ప్రవాస

భారతీయులతో న్యూజెర్సీలో సమావేశం అవుతారు. ఆగస్టు 5, 6 తేదీల్లో ఈ బృందం వాణిజ్యం, వ్యాపార వర్గాల వారిని న్యూయార్క్ లో కలుస్తారు. దీంతో పాటు పెప్సీ కో, హెచ్ సి ఏ కంప్యూటర్స్ తో కూడా ఈ బృందం సమావేశమవుతుంది. అదే రోజు వాషింగ్టన్ డిసి బయలుదేరి వెళ్లి ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ముఖ్యమంత్రి యాపిల్ సంస్థ తయారీ బృందంతో ట్రైనెట్ సిఈవో తో సహా పలువురు వ్యాపార ప్రతినిధులను కలుస్తారు. వీరితో పాటు గూగుల్, అమెజాన్ తో సహా పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు జరుపుతారు. దీని తర్వాత శాన్ ఫ్రాన్సిస్కో లో తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులతో సమావేశం ఉంటుంది. ఆగస్టు 10వ తేదిన శాన్ ఫ్రాన్సిస్కో నుండి ఈ బృందం సియోల్ బయలుదేరి వెళతారు.

**PN**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

లక్షలాది కుటుంబాలకు లబ్ధిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని , ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్.పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి న మంత్రి . మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని , కానీ గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. ఈ దరఖాస్తులను అత్యంత ప్రాదాన్యతాక్రమములో పరిష్కరించాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను చేపట్టాలని , జిల్లా కలెక్టర్ లు ఈ ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

పిఎన్

కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లాలో త్వరలోనే నైపుణ్యాల అభివృద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్న ట్లు, భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని హైదరాబాదులో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేసారు.. అనంతరం పట్టణంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగులు, డిగ్రీ, పీజీ పూర్తయిన తర్వాత స్వంతంగా ఉపాధి , ఉద్యోగ అవకాశాలు పొందేలా విద్యార్థులకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని , ఇందుకుగాను ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు.

పిటిసి, నల్లగొండ

**LEAD PM – AGRI ECONOMIST**

భారత్ ఆహార సమృద్ధి కలిగిన దేశమని, ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు సంబంధించి భారత్ పరిష్కారాలు చూపడంలో నిమగ్నమై ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంస్కరణలతో బలోపేతం చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. న్యూఢిల్లీలో నేడు 32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం కేంద్రప్రభుత్వ ఆర్థిక విధానానికి కేంద్రబిందువుపై ఉందని అన్నారు. భారత్ చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు పాలు, సుగంధద్రవ్యాల అతి పెద్ద ఉత్పత్తిధారిగా ఉందని అన్నారు. భారత్ రసాయనరహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని అన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించడం జరిగిందన్నారు.

**NSD**

**HAR GHAR TIRANGA:**

హర్ ఘర్ తిరంగ ప్రచార కార్యక్రమంలో దేశంలోని పౌరులు గత సంవత్సరం మాదిరిగానే ఉత్సాహంగా పాల్గొని మరింత ముందుకు తీసుకువెళ్లాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు ఈనెల 9 – 15 తేదీల మధ్య జాతీయ జెండాను తమ ఇళ్లపై ఎగురవేయాలని సామాజిక మాధ్యమ పోస్ట్ లో అమిత్ షా పేర్కొన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఒక జాతీయ ఉద్యమంగా మద్దతిచ్చారని ఆయన అన్నారు. ఎగరవేసిన జెండాతో సెల్ఫీ తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ harghartiranga.com లో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

**NSD**

**AWARD:**

దేశంలోనే తెలంగాణకు చెందిన అవయవ, కణ మార్పిడి సంస్థ (సొట్టో) ఉత్తమ కేంద్రంగా నిలిచిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించింది. 14వ భారత అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ విషయాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ జాతీయ పురస్కారాన్ని ప్రధానం చేశారు. జీవన్ దాన్ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి 5,541 అవయవాలు, కణాలను – 1,465 మృతిచెందిన దాతల నుండి సేకరించి 550 అవయవ మార్పిడులు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా జరిగాయని ఒక నివేదికలో తెలిపింది. 2023 లో వివిధ దేశాల్లో సగటు అవయవదానం రేటు ఒక మిలియన్ జనాభాకు 0.8 గా ఉండగా, ఇదే సంవత్సరానికి గాను తెలంగాణలో ఈ రేటు 5.48గా ఉందని తెలిపింది. జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా నిన్న హైదరాబాద్ లోని గాంధి వైద్య కళాశాల ఆడిటోరియంలో 143 కుటుంబాలను జీవన్ దాన్ సత్కరించింది.

**PN**

**TRANSFER:**

వివిధ శాఖలకు చెందిన 8 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఆదేశాలు జారీ చేసింది. రవాణ, గృహ, సాధారణ పరిపాలనా శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ ను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. వాణిజ్య పన్నుల కమీషనర్ గా ఉన్న డాక్టర్ టికె శ్రీదేవిని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు కమీషనర్ గా బదిలీ చేశారు. అదే శాఖలో ముఖ్య కార్యదర్శిగా ఉన్న సయ్యద్ అలీ ముర్తాజా రిజ్వీ తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ కొత్త కమీషనర్ గా వ్యవహరించనున్నారు.

**PN**

**<u>నవీన్ మిట్టల్:</u>**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల , జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట , ములుగు, ఆదిలాబాద్, జనగామ నిర్మల్ , నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వ హించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు . ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ప్రజలు తమ సలహాలు సందేహాలు , అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ద్వారా లేదా ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

పిటిసి నిర్మల్ జిల్లా

**<u>అనుదీప్ దురిశెట్టి</u>**

సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయా  నికి  వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లను ఆదేశించారు. ఈరోజు ఆర్డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు , తహసీల్దార్లు, తదితర రెవిన్యూ అధికారుల కాన్ఫరెన్స్ లో పాల్గొని వివిధ అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు.
HYD -PTC

**CPL (M):**
సిపిఐ ఎం రాష్ట్ర శాఖ చేపట్టిన సింగరేణి పరిరక్షణ (సేవ్ సింగరేణి) బస్సు యాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కోల్ బెల్ట్ లో ఈనెల 5వ తేదిన ముగుస్తుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సు యాత్ర అదే రోజు మధ్యాహ్నం ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లికి చేరుకుంటుందని తెలిపారు. పెనుబల్లి నుంచి సత్తుపల్లి వరకు ఒక భారీ ర్యాలీతో కొత్తగూడెంలో ముందుగా నిర్ణయించిన బహిరంగ సభ జరిగే ప్రాంతానికి ఆ సాయంత్రానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సభను ఉద్దేశించి ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఎ విజయ రాఘవన్ ప్రసంగిస్తారని తెలిపారు.
**PTC, KMM**

**<u>వాక్ ఫర్ ఇన్నోవేషస్</u>**

వాక్ ఫర్ ఇన్నోవేషన్ చొరవతో , గ్రామీణ స్థాయిలో ఆవిష్కరణలు , స్ఫూర్తిని రేకెత్తించడంతో పాటు, తెలివైన ఆలోచనలతో ప్రతిభావంతులను గుర్తించడం లక్ష్యంగా , ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని , కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.
పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**UGC:**
ప్రాంప్ట్ ఇంజనీరింగ్ లో ఆ రంగంలో నిపుణులకు కొరత ఉన్నప్పటికి భారతీయ విశ్వ విద్యాలయాలు ఈ కోర్సును నిర్వహించడానికి సిద్దంగా లేకపోవడం లోటని విశ్వ

విద్యాలయాల గ్రాంట్స్ కమీషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్ నిన్న అన్నారు. ప్రాంప్ట్ ఇంజనీరింగ్ అనేది ఇంజనీరింగ్ లో అవకాశాలున్న ఒక కొత్త శాఖ అని, ఈ రంగంలో వేలాది ఇంజనీర్ల అవసరం ఉందని అన్నారు.

**PN**

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 3rd August, 2024**

**SDP: MGL** **PAGE NO: 01**

**WEATHER**: Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagital, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Kamareddy districts of Telangana during the next 24 hours. Meteorological Centre said in its daily weather report today rain occurred at many places in Telangana during the last 24 hours, the report added. PN---6

**CM TOUR**: Chief Minister Revanth Reddy left for a foreign tour to attract new investments to the State. He departed for the United States from Rajiv Gandhi International Airport (RGIA), Shamshabad this morning. He was accompanied by are IT and Industry Minister Sridhar Babu and Chief Secretary Shanti Kumari. The team will visit New Jersey, Washington DC, New York, San Francisco, and Seoul, South Korea. According to official sources, tomorrow a gathering of Telangana expatriates living in New Jersey will take place. The team will meet with members of business and commercial groups in New York on August 5 and 6. In addition, the team will meet with PepsiCo and HCA Computers. Later that day, they will travel to Washington, DC to have talks with representatives of the World Bank. The Chief Minister will meet with Apple's manufacturing team, TriNet's CEO, and other business representatives. There will be meetings with representatives from Google, Amazon, and other companies, followed by an evening meeting with expatriate Telangana residents in San Francisco. The team will subsequently leave San Francisco on August 10 for Seoul. PN--15

**UGC**: University Grants Commission (UGC) Chairman Prof. M Jagadesh Kumar yesterday lamented that Indian universities were not ready to offer courses on Prompt Engineering, though industry had huge need of such professionals. Jagadesh Kumar said Prompt Engineering is an emerging area as thousands of prompt engineers are required by the industry. He said the universities can train a commerce or psychology student to become prompt engineers. He was addressing at the two-day conference on ‘Empowering Education Ecosystem, with the theme Resilience and Adaptability: Navigating Challenges in Education, hosted by FICCI